ఆదిలాబాద్-మంచిర్యాల

తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 06
జులై 2024 , పేజీలు 08





# ఫైన్‌లు సరే పార్కింగ్ స్థలాలెక్కడ..?



2లో

### సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని

## అలాగే కొనసాగించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 జూలై సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని అలాగే కొనసాగించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లాలోని తిర్యాణి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్ ఆవరణలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో సాధించిన ప్రగతిని అలాగే కొనసాగించి జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. జీవరాసి మనుగడకుదోహదపడే మొక్కలను నాటి సంరక్షించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. అనంతరం నీటి అయోగ్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీతి అయోగ్‌లో భాగంగా వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్యం,విద్య,వైద్యం,వ్యవసాయం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, మహిళలు, శిశువుల సంక్షేమం సంబంధిత అంశాలపై సంపూర్ణత అభియాన్ ద్వారా ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని, ఈ క్రమంలో కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాను సంపూర్ణత అభియాన్ ద్వారా ప్రథమ స్థానంలో ఉంచేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ( మిగితా 2లో )

### ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా

## మెరుగైన వైద్య సేవలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,జులై05, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిని ఆర్.ఎం.ఓ. భీష్మతో కలిసి ఆసుపత్రిలోని పలు వార్డులు, ల్యాబ్, ఫార్మసీ, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఆటో యూనియన్ వారితో కలిసి ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు ఆసుపత్రిలో గర్భిణులు, పసిపిల్లలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆధునిక పరికరాలు, పూర్తి సౌకర్యాలు కల్పించి సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మెను ప్రకారం భోజనం, పాలు అందించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, సిబ్బందిలో గైర్హాజరు అయిన వారి వివరాలు ప్రతి రోజు అందించాలని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, జనరేటర్లు ఎల్లప్పుడూ పని చేసేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు త్రాగునీటి అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్.ఓ. ప్లాంట్ నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్టులు డా. అలివేణి, డా. కీర్తి, సంబంధిత అధికారులు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగాలి బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జులై 5, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జెడ్పీ పాలక వర్గం పదవీ కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో గోవింద్, ఇతర అధికారులు కలెక్టర్ కు స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయ విభాగాల ను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు.



## వన మహోత్సవ కార్యక్రమంకు కేటాయించిన శాఖలు లక్ష్యాలను సాధించాలి

**- జిల్లా పాలనాధికారి రాజార్షి షా**



**ఆదిలాబాద్ టౌన్,సూర్య మేజర్ న్యూస్**

వన మహోత్సవ కార్యక్రమం కేటాయించిన శాఖలు లక్ష్యాలను సాధించాలి జిల్లా పాలనాధికారి రాజార్షి షా అన్నారు.శుక్రవారం కలెక్టర్ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖ అధికారులతో జిల్లా పాలన అధికారి రాజర్షిషా డిస్టిక్ లెవెల్ మానిటరింగ్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాల్లో 100% లక్ష్యాలను పూర్తి చేయుటకు శాఖల వారీగా ప్రణాళికలు రూపొందించాలని ,మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించాలని, ప్లాంటేషన్ పూర్తయిన తర్వాత నాటిన మొక్కలు పూర్తి వివరాలను హెూటల్లో అప్లోడ్ చేయాలని అన్నారు. మొక్కలు నాటే స్థలాన్ని మూడు రోజుల్లో పరిశీలించి, ఆ స్థలంలో ఎన్ని మొక్కలు నాటవచ్చు వివరాలు పూర్తి నివేదిక సమర్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న 468 గ్రామ పంచాయతీలలో ఉన్న నర్సరీలో ఉన్న స్టాక్ వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. వనమహోత్సవం ద్వారా వివిధ శాఖలకు కేటాయించిన లక్షలను పూర్తి చేయుటకు అటవీ శాఖ అధికారులు నిత్యం సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేందుకు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి ప్రశాంత్ ,బాజీరావు పాటిల్ ,డి ఆర్ డి ఓ సాయన్న ,సంబంధిత శాఖల అధికారులు ,ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ఫైన్‌లు సరే

## పార్కింగ్ స్థలాలెక్కడ..?

- పుట్ పాత్‌లను సైతం వదలని వ్యాపారసంస్థలు
- ఫైన్‌ల పేరుతో ప్రజల జేబులకు చిల్లులు
- వాహనాలను నిలిదెక్కడ...?

**మంచిర్యాల ప్రతినిధి,జులై05,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల పట్టణంలో ఫైన్‌ల పేరుతో ప్రజలకు జేబులకు చిల్లులు పెడుతున్నారని వాహనదారులు వాపోతున్నారు.పట్టణంలో పలు పనుల నిమిత్తం వాహనాలతో వస్తే నిలపడానికి కనీసం స్థలం



దొరకని పరిస్థితి.పట్టణంలో పలు వస్త్రదుకాణాల సముదాయాలు ఉండడంతో కొనుగోలు దారులు వస్తే వాహణాలను నిలపడానికి వీలు లేకుండా షాపుల ముందర సైతం వ్యాపారానికి సంబంధించిన బోర్డులు,ఇతర చిల్లర దుకణాలను ఏర్పాటు చేయడంతో వాహణదారులు పోవడానికి వీలు లేకుండా పోతున్నది.వర్షా కాలంలో డ్రైనేజి నీరు పోవడానికి నిర్మించిన నాళాలను సైతం కబ్జాలు చేసారు.దీంతో ప్రజలకు,వాహణదారులకు పోవడానికి వీలు లేకుండా మార్కెట్ రహదారి ఉన్నది.ట్రాఫిక్ నియంత్రణ కోసం వాహణాలను మధ్యలో నిలపడానికి ఏర్పాట్లను చేసి నప్పటికి దుకణాదారులు ముందు వరకు వారి సమానులను పెట్టడడంతో సాయంత్రం పూట ఆ మార్గం గుండా నడవడానికి సైతం ఇబ్బంది కరంగా ఉంటున్నదని ప్రజలు వాపోతున్నారు.మరో వైపు ట్రాఫిక్ పోలీసుల నో పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేశారంటూ ఫైన్‌లను బాదుతుండడంతో ప్రజలు లబోదిబో మంటున్నారు.వాహణాలకు ఫైన్‌లను విధించడంలో ఉన్న శ్రద్దలో కనీస కొంత మేరకైన పార్కింగ్ పై దృష్టి సారించాలని ప్రజలు,వాహణదారులు కోరుతున్నారు.

## ప్రతిరోజు బడికి రావాలి... డీఈవో ప్రణీత



**తలమడుగు,జులై05,సూర్య మేజర్ న్యూస్**

ప్రతిరోజు పాఠశాలకు వస్తూ జ్ఞానాన్ని నేర్చుకుంటూ రేపటి భావిభారత పౌరుల్లా ఉన్నత స్థానాలు అధిరోహించాలని జిల్లా విద్యాధికారి ప్రణీత అన్నారు. తలమడుగు మండలంలోని పల్లి (బి) గ్రామంలోనీ జడ్.పి.హెచ్.ఎస్ మరియు ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలను డీఈవో ప్రణీత సందర్శించింది అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారికి బోధన ఎలా నడుస్తుందో అడిగి తెలుసుకున్నారు అనంతరం మనబడిలో నడుస్తున్న పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. డీఈవో తో పాటు జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు ఎంపీపీ ఎస్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు ఉన్నారు.



### సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని

# అలాగే కొనసాగించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**మొదటి పేజీ తరువాయి.**

అధికారులు క్షేత్రస్థాయిలో పని చేస్తూ ఉద్యోగులు, అంగన్వాడి సిబ్బంది, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలోని మట్టిని భూసార పరీక్షలు చేయించుకొని కార్డులను పొందాలని, పరీక్ష నివేదిక ఆధారంగా సాగు చేయవలసిన పంటలపై రైతులకు మెలకువలు అందించాలని అధికారులను ఆదేశించారు. గర్భిణీ మహిళలు తమ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాలలో తమ వివరాలు నమోదు చేసుకొని సమయానుసారంగా వైద్య పరీక్షలు నిర్వహించుకుని, వైద్యులు సూచించిన మేర పౌష్టిక ఆహారం, మందులను తీసుకోవాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహిస్తే సమిష్టి అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అందరూ సమన్వయంతో పనిచేసి పూర్తి స్థాయిలో సాధించేలా కృషి చేయాలని, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలలో తమ వంతు బాధ్యత సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు, విష జ్వరాలైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధుల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఆయిల్ బాల్స్ పిచికారి చేసి దోమల వృద్ధిని అరికట్టాలని అన్నారు. గర్భిణీలు ప్రసవ సమయానికి సమీపంలోనే ఆసుపత్రులలో చేరాలని, సకాలంలో వైద్య సేవలు అందించి సాధారణ ప్రసవాలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారుచేసే అవకాశం కల్పించడం జరిగిందని, విద్యా సంవత్సరం ప్రారంభించిన రోజునే విద్యార్థులకు అందించడం అభినందనీయమని అన్నారు. జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్యల ద్వారా మహిళల ఆర్థిక స్వాగతం మనకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా శక్తి పథకంలో భాగంగా సంఘాల సభ్యుల బ్యాంకు లింకేజీ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని, చిన్న పరిశ్రమలు, క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తరపున అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలో నెలకొన్న త్రాగునీరు, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు ఇతర సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా

# కలెక్టరేట్ ముట్టడి



**నస్పూర్, జూలై 05, సూర్య మేజర్ న్యూస్:**

బొగ్గు గనుల ప్రైవేటీకరణ, బొగ్గు గనుల వేలంను వ్యతిరేకిస్తూ సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ లు మాట్లాడుతూ తెలంగాణ లో ఉన్న బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా సిపిఐ,ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 12వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 2015 లో కేంద్ర ప్రభుత్వం ఎంఎండిఆర్ చట్టాన్ని మార్చి దేశంలో ఉన్న నూతన బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థ లైన కోల్ ఇండియా, సింగరేణికి ఇవ్వకుండా ప్రైవేటు వారికి వేలం ద్వారా ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణి కి ఇచ్చే విధంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో కుమ్మక్కై సింగరేణి కి నాలుగు బొగ్గు బ్లాక్ లను తన అనుయాయులకు చెందే విధంగా సింగరేణి ని వేలం లో పాల్గొనకుండా అడ్డుకుందని ఆయన ఆరోపించారు. వేలంలో దక్కించుకున్న రెండు బొగ్గు బ్లాక్ లైన కోయ గూడెం ఓసిపి-3, సత్తుపల్లి ఓసిపి బిఆర్ఎస్ కు చెందిన అరబిందో, అవంతిక అనే ప్రైవేటు కంపెనీలు ఇంత వరకు ప్రారంబించలేదని, వాటిని రద్దు చేయడం తో పాటు మిగతా గనులను సింగరేణి కి ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కు లేఖ రాయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ లో ఉన్న బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణి కి చెందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో ఉన్న నూతన బొగ్గు గనులు సింగరేణికి దక్కాలంటే సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళన కార్యక్రమాల్లో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శులు ఎస్ కే. బాజీ సైదా, సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జోగుల మల్లయ్య, రేగుంట చంద్రశేఖర్, కలందర్ అలీ ఖాన్,బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సుదర్శన్,లింగం రవి,రాచర్ల చంద్రమోహన్ సంపత్ నాగభూషణం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ప్రసాద్ రెడ్డి అన్ని గనుల ఫిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత

**తలమడుగు,జులై05,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామానికి చెందిన కోటవోయిన లక్ష్మన్న ఇటీవల అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఆయనతో పదోవ తరగతి చదివిన 1998-1999 బ్యాచ్ వాళ్ళు ఆ కుటుంబానికి అండగానిలిచి వారికి చేయూతగా రూ.21000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మేము ఎప్పుడు మా స్నేహితుడి కుటుంబానికి తోడునీడగా ఉంటామని ఆ స్నేహితులు తెలిపారు.



### సమిష్టి కృషితోనే “తిర్యాని మండల”

# అభివృద్ధి సాధ్యమవుతుందని

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**తిర్యాని,జులై05,సూర్య మేజర్ న్యూస్**

సమిష్టి కృషితోనే “తిర్యాని మండల” అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.కొమరం భీం జిల్లా తిర్యాని మండలంలో నీతి అయోగ్ కార్యక్రమం భాగంగా సంపూర్ణత అభ్యాన్ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ దీపక్ , జిల్లా అడవి శాఖ అధికారి నిరంజన్ కుమార్, జిల్లా కలెక్టర్ వెంకటేష్‌తో పాల్గొన్నారు.వీరికి స్థానిక ఎంపీడీవో కార్యాలయం తరపున ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలైన గుస్సాడీ నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక కొమురం భీం చౌరస్తాలో కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి కొమరం భీమ్ చౌరస్తా నుండి కొమరం భీం కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొమరం కాంప్లెక్స్ వద్ద వనమోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా అడవి శాఖ అధికారి నిరంజన్, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అడిషనల్ కలెక్టర్ దీపక్ చాహత్ మొక్కలు నాటారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రజలందరినీ ఆరోగ్య వంతులు తయారు చేయడమే తమ విధి అని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు మొదటి మూడు నెలల్లోనే గర్భనిర్ధారణ పరీక్షలు చేయించుకొని వారి పేర్లు నమోదు చేసుకోవాల్సిన సూచించారు. మండలంలో మొత్తం 12, 216 మంది 30 సంవత్సరాలు పైబడిన వారు ఉండగా, అందులో ఇప్పటివరకు 50 శాతం మందికి షుగర్ పరీక్షలు, 24 శాతం మందికి బిపి పరీక్షలు నిర్వహించామని,



మిగిలిన 100 రోజుల్లో 100% పరీక్షలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభం ముందుకు బడిబాట కార్యక్రమం నిర్వహించామని, ప్రస్తుతం పాఠశాల మెరుగ్గా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. 6,7 తరగతుల్లో ప్రవేశాలు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మండలంలో కొన్నిచోట్ల అమ్మ ఆదర్శ పాఠశాల పనులు కొనసాగుతున్నాయని, మరికొన్నిచోట్ల మరుగుదొడ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. 100 రోజుల్లో ఈ పనులను పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి వాడుకలోకి తీసుకొస్తామని తెలిపారు. పదో తరగతి, ఇంటర్ ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. మండల వ్యవసాయ శాఖ



అధికారి తిరుమలేశ్వర్ మాట్లాడుతూ మండలంలో రైతు సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సంఘాలవారీగా పురుగుమందులను, వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నామని తెలిపారు. మండలంలో 3700మంది రైతులు పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. భూగర్భ జలాల వినియోగం కోసం సర్వే నిర్వహిస్తున్నట్లు నివేదికను కలెక్టర్ అందజేయనున్నట్టు పేర్కొన్నారు. అనంతరం ఏపీఎం సదానందం మాట్లాడుతూ మండలంలో మొత్తం 468 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని ,అందులో 5200 మంది మహిళలు సభ్యత్వం కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. 453 స్వయం సహాయక సంఘాలకు గ్రాండ్స్ రాగా ఇంకా 15 స్వయం సహాయక సంఘాలకు గ్రాండ్స్ రావాల్సిందని తెలిపారు. మండలంలో నూతనంగా 40 స్వయం సంఘాల ఏర్పాటు అవసరం ఉండగా అందులో ఇప్పటివరకు 20 స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశామని, మిగతా 100 రోజులలో లక్ష్యాలను చేరుకుంటామని తెలిపారు. మండలంలో 12 కోట్ల రుణం టార్గెట్ ఉండగా ఇప్పటివరకు 4.35 కోట్ల రుణం మంజూరు చేసినట్లు త్వరలోనే మిగతా మంజూరు చేస్తామని తెలిపారు. డి డబ్ల్యుఓ భాస్కర్ మాట్లాడుతూ మండలంలో గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పోస్టికాహారం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో సక్రమంగా అంగన్వాడి కేంద్రాలు పని చేస్తున్నాయని, పౌష్టికాహారాన్ని తీసుకొని గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు దృఢంగా తయారవ్వాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ మాట్లాడుతూ భారత దేశంలో వంద జిల్లాలు నీతి అయోగ్‌లో సెలెక్ట్ అయితే అందులో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఐదో స్థానంలో ఉందని తెలిపారు. నీతి అయోగ్ కార్యక్రమంలో 500 మండలాలు సెలెక్ట్ అయితే అందులో తిర్యాణి మండలం భారతదేశంలోనే మొదటి స్థానాన్ని సాధించిందని పేర్కొన్నారు. లక్ష్యాలను సాధించే క్రమంలో ప్రతి ఒక్కరి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. వనమోత్సవ కార్యక్రమంలో జిల్లాలో 53 లక్షలు మొక్కలు నాటే కార్యక్రమం ఉందని పేర్కొన్నారు. సంపూర్ణ అభ్యన్ కార్యక్రమంలో పూర్తిస్థాయిలో లక్ష్యాలను చేరుకోవడమే ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా వైద్యం, విద్య, పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ బిక్షపతి గౌడ్, అడిషనల్ డి ఆర్ డి ఓ రామకృష్ణ, పంచాయతీరాజ్ ఈ ప్రభాకర్, నీతి అయోగ్ ప్రత్యేక అధికారి బిల్లపు నంది, నీతి అయోగ్ తిర్యాణి మండల ప్రత్యేక అధికారి మనువేలు వెంకటేషన్, ఎంపీడీవో వేముల మల్లేష్, డాక్టర్ సిద్ధార్థ సిడిపిఓ రుక్సనా, అడవి శాఖ అధికారి శ్రీనివాస్ ఎం పి ఓ సుధాకర్ రెడ్డి, ఏపీవో షకీరుఆలి, తదితరులు పాల్గొన్నారు

### ప్రత్యేక అధికారులు

# ప్రజలతో మమేకమై పని చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 జూలై సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో స్థానిక ప్రజాప్రతినిధుల పదవీకాలం పూర్తయిన నేపథ్యంలో ప్రత్యేక అధికారులు కానీ నియమితులైన అధికారులు ప్రజలతో మమేకమై పని చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు జిల్లా కేంద్రం లోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులతో మండల అభివృద్ధి అధికారులు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధుల పదవీకాలం పూర్తయిన నేపథ్యంలో ఆ స్థానంలో నియమించబడ్డ అధికారులు వారివలె పని చేయాలని సూచించారు.ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. మండలంలోని ఎంపీడీవో తో పాటు ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. వివిధ రకాల సమస్యలతో వస్తున్న ప్రజలకు ఊరట కలిగించేలా వ్యవహరించాలని తెలిపారు.మండల స్థాయి అధికారులు ప్రతి విషయాన్ని ప్రత్యేక అధికారులతో చర్చిస్తారని వాటిని కూలంకషంగా వినడంతో పాటు పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు.మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వరకు అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.





# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీజేవైఎం కలెక్టరేట్ ముట్టడి



**నస్పూర్, జులై 05, సూర్య మేజర్ న్యూస్:**

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేవైఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం



నిర్వహించారు. కలెక్టరెట్ ముట్టడికి ప్రయత్నిస్తున్న నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, జాబ్ క్యాలెండరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిఎస్ సీ పరీక్షలు వాయిదా వేసి మెగా డిఎస్ సీ వేయాలని, జిఓ నెంబర్ 46 ను రద్దు చేసి కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం నస్పూర్ పట్టణ అధ్యక్షులు రాగిడి రవి, మంచిర్యాల బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బింగి సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా నాయకులు కొండ వెంకటేష్,రానవేణి శ్రీను,మద్ది సుమన్, చిరంజీవి, రాంవిలాస్,కుప్పిరాల విజయ్,కోటరీ వెంకటేష్ నేత, సుజిత్ పాల్గొన్నారు.

### రోడ్డుపై పడుకొని రోడ్డు కావాలని

# నిరసన తెలిపిన ఆదివాసీ నాయకుడు

**తిర్యాని,జులై05,సూర్య మేజర్ న్యూస్**

కొముర౦ భీం జిల్లా తిర్యాని మండలంలో గుండాల, మంగి, అంతర్గత రోడ్లతో పాటు తిర్యాని నుండి తాండూర్ ఐబికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో నిండిపోయింది, దీంతో మండల ప్రజలతో పాటు మండల కేంద్రానికి వచ్చే అధికారులు ఇబ్బందులకు గురవుతారు. ముఖ్యంగా మండల నుండి అత్యవసర కేసులు గర్భిణీ స్త్రీలకు అయితే నరకంగా మారాయి. దీంతో మండల కేంద్రానికి నీతి అయోగ్ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన కలెక్టర్ ముందు తిర్యాణి మండల కేంద్రానికి చెందిన ఆదివాసి నాయకుడు ధర్మ,రోడ్డుపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. ఒక దశలో తమకు రోడ్డు ఎంత అవసరమో కలెక్టర్ కాళ్లు పట్టుకొని ప్రాదయపడే ప్రయత్నం చేశాడు. అధికారుల అప్రమత్తమై ఆయనను ఆపారు ,రోడ్లపై స్పష్టమైన హామీ అడవి శాఖ అనుమతులు ఇచ్చి త్వరితగతిన రోడ్లు ప్రారంభిస్తామని హామీ ఇస్తేనే తన నిరసనను వినస్తానని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో పాటు అడిషనల్ కలెక్టర్ దీపక్ , జిల్లా అడవి శాఖ అధికారి నిరజ్ కుమార్‌ను అడ్డుకున్నారు. దీంతో కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆదివాసి నాయకులు గణపతి తదితరులు ఉన్నారు.



## గిరిజనుల అభివృద్ధి కోసం అన్ని చర్యలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 జూలై సూర్య మేజర్ న్యూస్**

గిరిజనుల అభివృద్ధి కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లాలోని తిర్యాని మండలం పంగిడి మాదార గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి సింటెక్స్ నల్లాలను ప్రారంభించి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



గిరిజనుల అభివృద్ధి కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఐటిడిఏ ఇస్తున్న రుణాలతో పాటు బ్యాంకు లింకేజీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థిక పరిపుష్టి కోసం తీసుకుంటున్న చర్యలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధి జరగనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను అకస్మిక తనిఖీ



**కాసిపేట,జులై 5, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని పలు పాఠశాలలను మండల విద్యాధికారి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలను సందర్శించారు.ఎంపీపీఎస్ లంబాడి తండా పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల్లో విద్యార్థ హాజరు శాతమును పెంచేలా చూడాలని ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య,వాణి కుమారిలకుసూచించారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. టిఎస్ మోడల్ స్కూల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనమును పరిశీలించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాణి కుమారి,ఎన్ లచ్చయ్య,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నాగమల్లయ్య,కేజీబీవీ ప్రిన్సిపల్ సరిత,సిసిఓ రాంబాబు పాల్గొన్నారు.



## ఈ.వి.ఎం.ల భద్రతకు పటిష్టమైన చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జులై 05,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని నస్పూర్లో గల ఈ.వి.ఎం. గోదాము వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం ఈ.వి.ఎం. గోదాము వద్ద బందోబస్తు ఏర్పాట్లను ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల,




చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాలకు సంబంధించి ఈ.వి.ఎం. గోదాములో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పటిష్టమైన నిఘా ఏర్పాట్ల మధ్య భద్రపరచడం జరిగిందని, సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగులకు వైద్య పరీక్షలు

**శ్రీరాంపూర్, జులై 5, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఉపరితల గనిలో జివిఆర్ కంపెనీ కాంట్రాక్టు ఉద్యోగులకు డివిజనల్ సీఎంవో డాక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి ఒక్క కాంట్రాక్ట్ ఉద్యోగి, తమ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో ఈ మెడికల్ క్యాంపులో ద్వారా తెలుస్తుందని, కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఏమైనా జబ్బు ఉన్నట్లయితే, వాటిని నివారించడానికి తగిన మందులు సంస్థ అందజేస్తుందని, ప్రతి ఒక్క కాంట్రాక్టు ఉద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. అలాగే ఉద్యోగులు తమ ఆహార అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా డిజిఎం పర్సనల్ అరవింద్ రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు కొరకు హెచ్డిఎఫ్సి బ్యాంక్ కంపెనీ తో ఒప్పందం చేసుకుంది అని తద్వారా బ్యాంకు ద్వారా లభించే ప్రయోజనాలు పొందవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, ఇన్చార్జి ఎస్ఓ టూ జిఎం ఏవి రెడ్డి, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ టి శ్రీనివాస్, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ఏరియా రక్షణ అధికారి శ్రీధర్ రావు, గని మేనేజర్ బ్రహ్మాజీ, డాక్టర్ లోక్నాథ్ రెడ్డి ఇతర అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఇంటి పరిసరాలను

## పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ఖానాపూర్ ,జులై 05,సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు సుభాష్ నగర్ స్థానిక కౌన్సిలర్ ఫౌజియ షబ్బీర్ పాషా ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో నీటిని నిల్వ వుంచుకోవద్దు అని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా నిల్వ ఉన్న నీటిలో లార్వా తయారై విష జ్వరాలు మలేరియా డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, ఇండ్లలో కూలర్లలో, నీటి కుడికలలో,చెట్ల కుండి లలో పరిసరాల్లో నీరు నిల్వ ఉంచకుండ జాగ్రత్తలు తీసుకోవాలని కౌన్సిలర్ పౌజియ షబ్బీర్ పాష ఆధ్వర్యంలో కాలనిలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది నారాయణ,రామలక్ష్మి,ఆశ వర్కర్ పుష్ప,అంగన్వాడీ టీచర్ మమత, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - ఏడి మైన్స్ జిల్లా అధికారి రవీందర్



**నేరడిగొండ, జులై 5, సూర్య మేజర్ న్యూస్**

మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఏడి మైన్స్ జిల్లా అధికారి రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం లకంపూర్, చించోలి, గ్రామపంచాయతీ లో వానాకాలంలో వచ్చే వ్యాధులపై, అవగాహన కల్పిస్తూ సీజనల్ వ్యాధులను నివారణ లక్ష్యంగా ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు,ప్రతి వాడలో వర్షపు నీరు,మురికి నీరు నిల్వ ఉండకుండా ప్రతి మురికి కాలువలో బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రతపై, వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగు, ప్రతి ఇంటింటికి డ్రై డే కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ అవగాహన కల్పించడం జరిగిందని పంచాయతీ సెక్రటరీ రవికిరణ్ తెలిపారు , ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శ్రీలత, ఆశా కార్యకర్తరజిని, పోశెట్టి,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పంటలను పరిశీలించిన

## వ్యవసాయ అధికారి పుల్లయ్య.

**నేరడిగొండ, జులై 5, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బొందడి గ్రామంలో వానకాల పంటలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పరిశీలించారు వాన కాలంలో వేసే ప్రతి పంటను విస్తీర్ణ అధికారి చే ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి రైతులను కోరారు మండలంలోని ప్రతి రైతులు పంటలను ఆన్లైన్లో నమోదు చేయించుకుంటే రైతులు పండించిన పంటకు మార్కెట్లో ఇబ్బందులు ఉండవని అన్నారు పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి బిర్రుభాస్కర్, రైతు శ్యాం రావు,ఆడే పరుశురాం తదితరులు ఉన్నారు.



## ఘనంగా జడ్పిటిసిలకు సన్మానం

బోథ్, జులై 05,సూర్య మేజర్ న్యూస్



జిల్లా ప్రజా పరిషత్ సభ్యుల పదవి కాలం పూర్తి కావడంతో కలెక్టర్ చేతులమీదుగా జిల్లా ప్రజా పరిషత్ సభ్యులకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బోథ్ జడ్పీటీసీ సంధ్య రాణి మాట్లాడుతు ఐదు సంవత్సరాల క్రితం జెడ్పిటిసిగా తనను గెలిపించి అందరికి సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.వైద్యురాలిగా ఉన్న తాను బోథ్ ప్రాంతంలోని దశాబ్దాలుగా ఉన్న సమస్యలు గుర్తించి అవగాహన కల్పించుకొని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి జెడ్పి



సమావేశాలలో చర్చించడం జరిగిందని,గత 5 ఏళ్లలో ప్రభుత్వంలోని కీలక మంత్రుల వద్దకు అనేక సార్లు ఈ ప్రాంత సమస్యలను తీసుకెళ్ళి అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని తెలిపారు.శిథిలావస్థకు చేరిన ఆసుపత్రిని 100 పడకల స్థాయికి అప్ గ్రేడ్ చేయించి మొదటి దశలో 10.5కోట్లు, తర్వాత 17 కోట్లు మొత్తం 27.5 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని. దీనికి సహకరించిన మాజీ మంత్రి హరీష్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.శిథిలావస్థకు చేరిన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి 2 కోట్ల నిధుల మంజూరుకు ఫైనాన్స్ క్లియరెన్స్ చేయించడం జరిగిందని,సిహెచ్సిలో గర్భిణీ మహిళలకు స్కానింగ్ యంత్రంకు 10 లక్షలను మంజూరు చేయించడం జరిగిందని, అందుకు సహకరించిన అప్పటి కలెక్టర్ దివ్య దేవరాజన్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే రెవెన్యూ డివిజన్, నాలెడ్జ్ సెంటర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు అంశాలను అనేక సార్లు అప్పటి ప్రభుత్వ పెద్దల దృష్టికి నా వంతుగా తీసుకెళ్ళే ప్రయత్నం చేశానని చెప్పుకొచ్చారు.జడ్పీ నిధులను మండలంలోని ఆదివాసి గ్రామాల్లో అభివృద్ధికి కేటాయించి సబ్ సెంటర్లు, అంగన్వాడిల నిర్మాణానికి నిధులు మంజూరుకు నా వంతు ప్రయత్నం చేశానని,మహిళగా రాజకీయాల్లో ఉండే పరిమితులను, పరిధులను దాటుకుని మన ప్రాంత అభివృద్ధికి నేను సాధించింది కొంచమే అయినప్పటికీ, భవిష్యత్తులో మరింత అభివృద్ధికి కృషిచేసే మార్గాలను తెలుసుకొని మరింత పట్టుదలతో మీ అభిమానం అండదండలతో గతంలో నెరవేరని సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానని తెలుపుతు,తనకు ఈ 5 సం.లలో అండగా నిలబడ్డ కార్యకర్తలకు, మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కావెంజర్ పోస్టు

## భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

కాసిపేట,జులై 5, సూర్య మేజర్ న్యూస్

కాసిపేట మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కావెంజర్ (1) పోస్టు భర్తీకి స్థానిక మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. స్కావెంజర్ పోస్టుకు 18 నుండి 45 సంవత్సరములలోపు ఉండి, ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. నివాస ధ్రువీకరణ పత్రము, ఏడవ తరగతి పాస్ సర్టిఫికేట్ బోనఫైడ్ సర్టిఫికెట్తో జులై 10 తారీఖు సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తులను మండల విద్యావనరుల కేంద్రంలో సమర్పించాలని సూచించారు.

## మిత్రుడికి ఆత్మీయ సన్మానం

బోథ్, జులై 5,సూర్య మేజర్ న్యూస్



బోథ్ పట్టణ ఎంపీటీసీగా ఐదు సంవత్సరాలు ఎలాంటి మచ్చ లేకుండా తన పదవి కాలాన్ని సగర్వంగా ముగించుకున్న సందర్భంగా తమ చిన్ననాటి ఆత్మీయ మిత్రులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డ గంగారెడ్డితో కలిసి కురుమే మహేందర్ ను ఆత్మీయంగా సన్మానించుకోవడం జరిగింది.ఇక మున్ముందు రాజకీయాలలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మిత్రులు హృదయపూర్వకంగా అభిమానంతో కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డ గంగారెడ్డి, మిత్రులు అప్పల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు భోజన్న, బారె నాగేందర్, దొర రాజశేఖర్, సిరిపురం చందు, ఆడేపు కిరణ్ పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనం అదుపుతప్పి

### వాగులో కొట్టుకుపోయిన వ్యక్తి మృతి

కెరమెరి,జులై 05,సూర్య మేజర్ న్యూస్

జైనూరు మండలంలోని జామిని గ్రామానికి చెందిన జాదో ప్రకాష్ (40)అనే వ్యక్తి కెరమెరి మండలంలోని కేలికే గ్రామం వద్ద గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనం అదుపుతప్పి వాగులో



పడిపోగా, పోలీసులు గురువారం సాయంత్రం నుండి గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం ఖైరి గ్రామం వద్ద మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మహారాష్ట్రలోని జివితి గ్రామం నుండి కెరమెరి మీదుగా జైనురు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుడి బావ శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### సీజనల్ వ్యాధులపై పాఠశాల విద్యార్థులకు

## అవగాహన కార్యక్రమం

భైంసా,జులై 05,సూర్య మేజర్ న్యూస్

భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా వైద్యులు పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన మలేరియా,జ్వరం,దగ్గు వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మతిన్,డాక్టర్ కమలేష్,నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి,ఏఎన్ఎం రమాదేవి,పాఠశాల ప్రిన్సిపాల్ జబ్బర్,వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్,కోఆర్డినేటర్ గంధం సాయినాథ్,తదితరులు పాల్గొన్నారు.



### డిఈఈరవికాంత్ వేధింపులకు గురి చేస్తున్నాడని

### కార్యాలయం ఎదుట నిరసన



ఆసిఫాబాద్ ప్రతినిధి 5 జూలై సూర్య మేజర్ న్యూస్

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయ డిఇ రవికాంత్ వేధింపులకు గురి చేస్తున్నాడని నిరసిస్తూ శుక్రవారం కార్యాలయం గేటుకు తాళం వేసి కార్యాలయంలో పనిచేస్తున్న అటెండర్లు రెండు గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అటెండర్ దేవిదాస్ మాట్లాడుతూ తన భార్య లహరికి తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నాయని వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లేందుకు ఫోన్లో సంభాషించానని ఇద్దరి మధ్య వాగ్వాదం పెరిగిందన్నారు. అయితే తన వల్ల ఏదైనా తప్పులుంటే శాఖ పరంగా చర్యలు తీసుకోవాలి కానీ అలా చేయలేదన్నారు. ఈనెల 4న తన పైన పోలీసులకు డిఇ రవికాంత్ ఫిర్యాదు చేశారని, దీంతో పోలీసులు తనను చిత్రహింసలకు గురి చేశారన్నారు. తాను ఏదైనా తప్పు చేస్తే శాఖాపరంగా చర్యలు తీసుకోవాలి కానీ ప్రభుత్వ ఉద్యోగిని పోలీసులు పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కొట్టడం ఎంతవరకు సమంజసంమన్నారు. పోలీసుల చిత్రహింసలలో తాను మృతి చెందితే తమ కుటుంబం పరిస్థితి ఏమిటని వారిని ఎవరు ఆదుకుంటారని, దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యాలయ అటెండర్లు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

ఇరిగేషన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తన భర్త దేవిదాస్ ను స్థానిక పోలీసులు ఈ నెల నాలుగన పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి తీవ్రంగా చిత్రహింసలకు గురి చేశారని ఇరిగేషన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అటెండర్ దేవిదాసు భార్యలహరి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.తన భర్త ఏం తప్పు చేశాడని పోలీసులు చిత్రహింసలకు గురి చేశారని తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈవిషయమై డి ఈ రవి కాంత్ ను ఫోన్లో సంప్రదించగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు.

### జిల్లా లెవల్లో ప్రథమ బహుమతి

## గెలుచుకున్న మండల విద్యార్థి

కాసిపేట,జులై 5, సూర్య మేజర్ న్యూస్

కాసిపేట మండలంలోని దేవాపూర్లోని జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ప్రీతి కుమారి జిల్లా లెవల్ పెయింటింగ్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 ను పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా స్థాయి లో శుక్రవారం రోజు జిల్లా సైన్స్ సెంటర్ లో నిర్వహించిన పెయింటింగ్ పోటీలలో భూమి పునరుద్దరణ, ఎడారీకరణ మరియు కరువు స్థితిస్థాపకత అనే అంశంలో ప్రీతి కుమారి ప్రథమ బహుమతి పొందారు. ప్రీతి కుమారి ని మంచిర్యాల జిల్లా విద్యాశాఖధికారి యాదయ్య 500 రూపాయలు, సర్టిఫికెట్, డిక్షనరీ ని బహుకరించి అభినందించారు. ఎస్ఓ లు సత్యనారాయణ మూర్తి , చౌదరి , డిఎస్ఓ మధు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ రమేష్ , డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ కుమార్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ప్రీతి కుమారి ని అభినందించారు.



### మండల ప్రత్యేక అధికారిగా
## భాధ్యతలు స్వీకరించిన విజయ లక్ష్మీ

**కడెం,జూలై 5, సూర్య మేజర్ న్యూస్:**
కడెం మండల ప్రత్యేక అధికారిగా డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.కడెం మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం పూర్తయినందున డీఆర్డీఓ పిడిగా కొనసాగుతున్న విజయలక్ష్మిని కడెం మండల ఇన్చార్జిగా నియమించారు.ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగ



బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మికి ఎంపీడీఓ అరుణ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అరుణ, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, టీఏ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### అన్నదానంతో
## అభాగ్యుల ఆకలి తీరుస్తున్న ఆంజనేయులు



**లోకేశ్వరం,జూలై 05,సూర్య మేజర్ న్యూస్**
భైంసా ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా నందిపేట్,మాక్లూర్ మండలాలలోని అనాథలకు, ,నిజామాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్,ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలోని అభాగ్యులకు,వికలాంగులకు,మతిస్థిమితం లేని వారికి దాదాపు 70 మందికి భైంసా ఫుడ్ బ్యాంక్ వ్యవస్థాపకులు యం.ఆంజనేయులు అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యం.సునంద పాల్గొన్నారు.

### సమాజ సేవకునికి
## ఎమ్మెల్యే ఘనంగా సన్మానం

**భైంసా,జూలై 05,సూర్య మేజర్ న్యూస్**
కుబీర్ గ్రామానికి చెందిన సమాజ సేవకుడు,సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ డాక్టర్ సాప పండరికి ఇటీవల గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగా ముధోల్ నియోజకవర్గ శాసన సభ్యులు పవర్ రామారావు పటేల్ భైంసాలోని ఎమ్మెల్యే కార్యాలయములో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భైంసా మాజీ ఎంపీపీ రజాక్,వానల్పాడు మాజీ సర్పంచులు శ్రీనివాస్,రాజేశ్వర్,నాయకులు సాయరెడ్డి,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



### సీజనల్ వ్యాధులపై
## పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**ముధోల్, జులై05 ,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా వైద్యులు పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యులు మాట్లాడుతూ వర్షా కాలంలో వర్షపు నీరు,



మురుగు నీరు నిల్వ ఉండడం వల్ల దోమల బెడదతో టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి విషపు జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఆహారం తీసుకునే ముందు, మల విసర్జన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని,దోమలు పుట్టకుండా, కుట్టకుండా నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జబ్బర్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మతిన్, డాక్టర్ కమలేష్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి, ఏఎన్ఎం రమాదేవి, కోఆర్డినేటర్ గంధం సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### సంఘ భవన నిర్మాణానికి
## నిధులు మంజూరుకై ఎమ్మెల్యేకు వినతి



**ముధోల్,జూలై05,సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన ముధోల్‌లోని మున్నూరు కాపు సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని శుక్రవా రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ కు ము న్నూరు కాపు సంఘ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం మున్నూరు కాపు సంఘం మినీ ఫంక్ష న్ హాల్ నిర్మాణం చేపట్టామని, ప్రభు త్వం ద్వారా సంఘ భవనానికి నిధు లు మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు. స్పందించిన ఎమ్మె ల్యే సంఘ భవనానికి నిధులు అయ్యే విధంగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తాటివార్ రమేష్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల లవన్, ఉపాధ్యక్షులు రేకులపల్లి రాజేశ్వర్, కోశాధికారి సాయిలు, సంఘ సభ్యులు దశరథ్,గంగాధర్,రాజులు, సురేష్, పోతన్న,నర్సయ్య, శంకర్ ,నాగేష్ తదితరులు ఉన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

**కాసిపేట, జులై 5 ,సూర్య మేజర్ న్యూస్**
కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐటీయూసి ఎస్సిడబ్లూయు ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బొగ్గు బావులను ప్రైవేట్ పరం చేయడానికి వ్యతిరేఖంగా ఏఐటియుసి నిర్వహించిన కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాకు కాసిపేట 1, 2 గనుల నుండి కార్మికులు భారీ ఎత్తున వెళ్లారు.అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి ధాగం మల్లేష్, మీనుగు లక్ష్మీ నారాయణ,గొల్ల శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





**ముధోల్,జూలై05, సూర్య మేజర్ న్యూస్**
ముధోల్ నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చేతుల మీదుగా శుక్రవారం బాసర, ముధోల్ మండలాలకు చెందిన లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ కల్యాణ లక్ష్మి నిరు పేదలకు ఎంతో అండగా ఉంటుం దన్నారు.మహిళల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంద న్నారు.అన్ని వర్గాల అభ్యున్నతికి బీజేపీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని కోరా రు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే,నాయకులతో కలిసి మొక్క లను నాటారు. ఈ కార్యక్రమం లో తహ సీల్దార్ విట్టల్,ఆర్ఐ నారాయ ణ,ఎంపీడీవో రాము లు నాయక్, ఏపీవో శిరీష, బీజేపీ మండల అ ధ్యక్షులు కోరి పోతన్న,మాజీ జెడ్పి టిసి లక్ష్మి నర్సాగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,మాజీ ఎంపీ టీసీలు దేవోజి భూమేష్ ,లక్ష్మీ నారాయణ,నాయకులు తాటి వార్ రమేష్ ,సతీష్ రెడ్డి ,దశరత్, ధర్మపురి శ్రీనివాస్, మోహన్ యాదవ్, కదం సంతోష్ పటేల్ ,బత్తి నొల్ల సా యి,యోగి,ఆయా గ్రామాల్లో మాజీ సర్పంచ్లు ,మాజీ ఎంపీటీసీ లు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై
## అవగాహన కార్యక్రమము

**చెన్నూర్, జూలై 05,సూర్య మేజర్ న్యూస్**
జిల్లా పాలనాధికారి ఉత్తర్వుల మేరకు చెన్నూర్ పట్టణంలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పై మెడికల్ సిబ్బంది అవగాహన కార్యక్రమము నిర్వహించారు. కార్యా చరణలో భాగంగా శుక్రవారం రోజున 1 వ వార్డ్ & 2వ వార్డ్ యందుకార్యక్రమమును నిర్వహించారు.ఇందులో భాగంగా మెడికల్ సిబ్బంది వార్డు ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ,తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపారు. వార్డుల యందు స్ప్రేయింగ్, సైడ్ బుషెస్ తొలగింపు, సైడ్ డ్రెయిన్ క్లీనింగ్ వంటి పలు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. మరియు వార్డుల యందు నీరు నిలిచి ఉన్న ప్రాంతాలలో లార్వా ప్రబలకుండా ఆయిల్ బాల్స్ వేసినారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ చైర్ పర్సన్ అర్చన రామ్ లాల్ గిల్డా, 1 వ వార్డ్ కౌన్సిలర్ పొగుల సతీష్ , 2 వ వార్డ్ కౌన్సిలర్ కమ్మల శ్రీనివాస్ , చెన్నూరు మున్సిపల్ కమిషనర్ గంగాధర్ ,ఎ.ఇ. సాయి , మెడికల్ ఆఫీసర్ జగదీష్ దోబా , ఆశా కార్యకర్తలు , వార్డ్ ఆఫీసర్లు , మున్సిపల్ సిబ్బంది , మెప్మా సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన
## నిర్మల్ కాంగ్రెస్ నాయకులు



**నిర్మల్ జులై 5, సూర్య మేజర్ న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిర్మల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ బీఆర్ఎస్పి రాజీనామా చేసి కాంగ్రెస్లో చేరిన సందర్భంగా ఆయనతో కలిసి సీఎంను కలిసి శాలువాతో సత్కరించారు. ఇందులో పార్లమెంట్ జిల్లా ఇన్చార్జ్ సత్తు మల్లేశ్, మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్జున్ మాన్ అలీ, తదితరులున్నారు.

## నాడు తండ్రి నేడు తనయుడు





**ఖానాపూర్ రూరల్ ,జూలై 05 సూర్య మేజర్ న్యూస్**

ఈ మధ్యకాలంలో జరిగిన బదిలీలు ప్రమోషన్ల ప్రక్రియలో భాగంగా షేక్ ఇమ్రాన్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మస్కాపూర్ యందు పి.డి.గా నియమితులయ్యారు. విశేషమేమిటంటే ఈయన తండ్రి అయిన షేక్ ఇమామ్ గతంలో ఇదే పాఠశాలలో 12 సంవత్సరాలు పి.ఈ.టి గా పనిచేసినారు. ఆ సమయంలో ఎందరో విద్యార్థులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి ఆటల కు ఎంపికైనారు. ఆయన ప్రోత్సాహంతో ఎందరో వ్యాయామ ఉపాధ్యాయులుగా తయారైనారు. ఎందరో విద్యార్థులు మంచి మంచి ఉన్నత స్థానాల్లో, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఆ రోజుల్లో కోకో వాలీబాల్ పోటీలలో మస్కాపూర్ విద్యార్థులు ముందు వరుసలో ఉండేవారు. ఆటలు అంటే షేక్ ఇమామ్, షేక్ ఇమామ్ అంటే ఆటలు అనే స్థాయి గుర్తింపు షేక్ ఇమామ్ కు లభించింది. పాఠశాలకు ఆయన చేసిన సేవలు వర్ణించలేనివి. క్రమశిక్షణ గల విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఆయన చూపిన చొరవ చాలా అభినందనీయమైనది. ఆయన కొడుకు షేక్ ఇమ్రాన్ ఇదే పాఠశాలకు రావడంతో మస్కాపూర్ వాసులు, అప్పటి పూర్వ విద్యార్థులు షేక్ ఇమామ్ యొక్క సేవలను గుర్తు చేసుకున్నారు. ఇమ్రాన్ కూడా తన తండ్రి వలె చురుకుగా పనిచేస్తూ మంచి గుర్తింపు పొంది, పాఠశాల విద్యార్థులు ఆటపాటల్లో ముందు బస్సులో ఉండేలా విద్యార్థులు తీర్చిదిద్దాలని ఆకాంక్షించినారు. అనంతరం మస్కాపూర్ వాసులు, పూర్వ విద్యార్థులు ఇమ్రాన్ కు అభినందనలు తెలిపినారు.

### పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**నిర్మల్ జులై 5, సూర్య మేజర్ న్యూస్**

చెత్త చెదారం నిల్వ ఉండకుండా చూడాలని డీఎంహెచ్వో ధనరాజ్ అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని వెంకటాద్రిపేట్ కాలనీలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. వాడి పడేసిన వస్తువులలో నీరు నిలువఉండకుండా చూడాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని తెలిపారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**నిర్మల్ జులై 5, సూర్య మేజర్ న్యూస్**



అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిడ్స్ అథ్లెటిక్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ, పీడీ సత్తయ్య తెలిపారు. 12 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో 100 మీటర్ల పరుగులో బి. అర్చన, 400 మీటర్లలో మేధశ్రీ మొదటి స్థానంలో నిలిచిందని, ఈనెల 7న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొన్ననున్నారు.

## అనుమతులు లేని కట్టడాల తొలగింపు



**నిర్మల్ జులై 5, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ ఎన్టీఆర్ స్టేడియం ఎదుట అక్రమంగా నిర్మించిన దుకాణాలను శుక్రవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. నిర్మల్ పట్టణంలో మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు చేపట్టరాదని అక్రమంగా కట్టడాలను చేపట్టినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### అమ్మకోసం అమ్మతో ఓ మొక్క కార్యక్రమం

**నిర్మల్ జులై 5, సూర్య మేజర్ న్యూస్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు అమ్మ కోసం అమ్మతో ఒక మొక్క అనే కార్యక్రమంలో భాగంగా నిర్మల్లోని



ఇంద్రనగర్ కాలనీలో శుక్రవారం బీజేపీ నాయకులు మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఈ మొక్కలు నాటి దేశమంతా పచ్చగా కళకళలాడేలా చేయాలని జిల్లా అధ్యక్షులు అంజి కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు, తదితరులు ఉన్నారు.

### పద్మావతి నగర్ పద్మశాలి సంఘం కార్యవర్గం ఏర్పాటు

**ఖానాపూర్ టౌన్ జూలై 5 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని పద్మావతినగర్ పంథా పద్మశాలి సంఘము నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నడిమెట్ల రమేష్, ఉపాధ్యక్షులుగా కుందారపు రాజేష్, ప్రధానకార్యదర్శిగా వేముల నాగరాజు,కోశాధికారిగా వెన్నం అంజయ్య,ప్రచార కార్యదర్శిగా నడిమెట్ల రాజేందర్లు ఎన్నికయ్యారు.





### తాత్కాలిక బదిలీలను నిలిపేలా కృషి చేయండి
### - కేకే ఓసిపి ఆపరేటర్ల వినతి

**మందమర్రి టౌన్, జులై 5, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఓసిపి ఆపరేటర్లను సింగరేణి యాజమాన్యం ఏరియాలోని కేకే ఓసిపి నుండి మణుగూరు ఏరియాకు ఓసిపి ఆపరేటర్లను తాత్కాలిక (డిప్యూటేషన్) బదిలీ చేయడాన్ని యాజమాన్యం తో మాట్లాడి నిలిపివేసేలా కృషి చేయాలని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ కు ఓసిపి ఆపరేటర్లు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఈపి ఆపరేటర్ల సమస్యలపై జనక్ ప్రసాద్ సానుకూలంగా స్పందించి సాధ్య మయ్యేంత వరకు కృషి చేస్తానని వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్, ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, కేకే ఓసిపి పిట్ కార్యదర్శి సూనె సాంబయ్య, ఈపి ఆపరేటర్లు డి మల్లికార్జున్, జంగా నరసింహారెడ్డి, సల్ల ప్రభాకర్, గోలీ రామానుజం, ఎడ్ల సత్యనారాయణ, కుర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా
## (అథవాలే) పార్టీలో చేరికలు

**మందమర్రి టౌన్, జులై 5, సూర్య మేజర్ న్యూస్.**

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలే) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. శుక్రవారం జాను స్టూడియో లో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీలో చేరిన గుడికందుల తిరుపతి తో పాటు పలువురికి రమేష్ పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన గుడికందుల తిరుపతిని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తుంగపిండి రమేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ నిరంతరం ప్రజలతో మమేకమై వారి మధ్యలో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించేందుకు పోరాడుతానని, జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా ఉంటానని తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యదర్శి తుంగపిండి రమేష్ కు, పార్టీ రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ధరంపురి శ్రీనివాస్, మామిడిపల్లి ప్రకాష్, ఎండి యాకూబ్, పులిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఉద్యోగికి అండగా నిలిచి ఔన్నత్యాన్ని చాటిన సెక్యూరిటీ సిబ్బంది

**మందమర్రి టౌన్, జులై 5, సూర్య మేజర్ న్యూస్.**

ప్రమాదానికి గురైన తోటి ఉద్యోగికి ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం పట్టణంలోని సింగరేణి & ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ సంయుక్తంగా తమవంతుగా 104500/- రూపాయలను అతనికి అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. గత మాసంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ తోట తిరుపతికి తోటి సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగులు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ తిరుపతి కి అండగా నిలిచేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం శుక్రవారం అందరు కలిసి సేకరించిన 104500 నగదును మందమర్రి పట్టణంలోని ఏరియా ఎస్ అండ్ పిసి కార్యాలయంలో ఏరియా సెక్యూరిటీ అధికారి రవి చేతుల మీదుగా తోట తిరుపతి కి అందజేసి వారి ఔదార్యం చాటుకున్నారు. మందమర్రి పట్టణంలోని మొదటి జోన్ లో నివాసం ఉంటూ, సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీగా విధులను నిర్వహిస్తూ, గత నెల విటిసిలో విధులు ముగించుకొని, కాసేపట్లో ఇంటికి చేరుకునే తరుణంలో రోడ్డు ప్రమాదానికి గురి కాగ తలకు తీవ్ర గాయం కావడంతో, అతని కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. ఆపరేషన్ కు పది లక్షల రూపాయలు ఖర్చవుతుందని తెలుసుకున్న ఏరియా సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగులు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, అందరు కలిసి తిరుపతికి అండగా నిలిచి, తమవంతు ఆర్థిక సాయం అందజేసి ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఓ రవి, సీనియర్ ఇన్స్పెక్టర్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ శంకర్, జూనియర్ ఇన్స్పెక్టర్ సుధాకర్, పిట్ కార్యదర్శి సంజీవ్, రాజయ్య, సూపర్వైజర్ శ్రీకాంత్, ఎస్ అండ్ పిసి సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం

# 6 వేల 66 కోట్ల రూపాయలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల ప్రతినిధి,జూలై 05, సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం 6 వేల 66 కోట్ల రూపాయలుగా నిర్ధేశించడం జరిగిందని, బ్యాంకర్లు తమకు నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో కలిసి బ్యాంకర్లతో రుణాల లక్ష్యసాధన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లా రుణ ప్రణాళిక లక్ష్యం 6 వేల 66 కోట్ల రూపాయలుగా నిర్ధేశించడం జరిగిందని, లక్ష్యాలను సాధించే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. మార్చి 31, 2024 నాటికి 4 వేల 540 కోట్ల రూపాయలు రుణాలు అందించడం జరిగిందని, పంట రుణం క్రింద 1 వేయి 435 కోట్ల రూపాయలు, వ్యవసాయ రంగానికి 2 వేల 140 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ పంట రుణాలు 2 వేల 418 కోట్ల రూపాయలు, అనుబంధ రుణాలు 560 కోట్ల రూపాయలు, మొత్తం వ్యవసాయ రంగానికి 3 వేల 321 కోట్ల రూపాయలు, సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల కొరకు 826 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 138 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణ రుణాలు 268 కోట్ల రూపాయలు, ప్రాధాన్యత రంగాలకు 4వేల 665 కోట్ల రూపాయలు, ప్రాధాన్యేతర రంగాలకు 1వేయి 400 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. 7 వేల 900 గ్రామీణ స్వయం సహాయక సంఘాలకు గాను 430 కోట్ల రూపాయలు, ఖరీఫ్ సీజన్‌లో పంట రుణాల లక్ష్యం 1 వేయి 453 కోట్ల రూపాయలు, రబీ సీజన్‌లో 965 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్ధేశించడం జరిగిందని తెలిపారు. మహిళా శక్తి పథకం క్రింద 5 వేల 604 యూనిట్లు లక్ష్యంగా నిర్ధేశించడం జరిగిందని, ఇందులో క్యాంటీన్ సర్వీస్ 5 యూనిట్లకు 1 కోటి రూపాయలు, 200 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు 4 కోట్ల రూపాయలు, 5 పాడి పరిశ్రమ యూనిట్లకు గాను 4 కోట్ల 50 లక్షల రూపాయలు,16 కోళ్ళ పరిశ్రమ యూనిట్లకు గాను 46 లక్షల రూపాయలు, 2 వేల ఇంటి వద్ద కోళ్ళ 'పెంపకం యూనిట్లకు గాను 3 కోట్ల రూపాయలు, 1 డైరీ పార్లర్ యూనిట్ కొరకు 1.90 లక్షల రూపాయలు,1 చేపల విక్రయ కేంద్రం యూనిట్ కొరకు 10 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం రైతులు, వ్యాపారస్తులు, పి.ఎం.ఈ. జి.పి.,ఎస్.సి.,ఎస్.టి.కార్పొరేషన్లతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పథకాల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు.వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో వరి పంట రుణ పరిమితి ఎకరాకు 43 వేల నుండి 45 వేల రూపాయలు, పత్తి పంటకు ఎకరాకు 44 వేల నుండి 46 వేల రూపాయలతో పాటు ఇతర పంటలకు పరిమితి నిర్ధేశించడం జరిగిందని, పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా గేదెలు, ఆవులు ఒక్కొక దానికి రుణ పరిమితి 31 వేల నుండి 33 వేల రూపాయల వరకు నిర్ధేశించడం జరిగిందని, గొర్రెల యూనిట్‌కు 22 వేల నుండి 24 వేల రూపాయలుగా నిర్ధేశించడం జరిగిందని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, ఆర్.బి.ఐ.ఎ.జి.ఎం. సాయితేజరెడ్డి, నాబార్డు డి.డి.ఎం. వీరభద్రుడు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాల వ్యక్తులకు కౌన్సిలింగ్

**శ్రీరాంపూర్, జులై 5, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ పోలీసు స్టేషనులో వాహనాలకు నెంబర్ ప్లేట్ లేని వ్యక్తులకి శుక్రవారం రోజున శ్రీరాంపూర్ పోలీసులు కౌన్సిలింగ్



చేసి, తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ అమర్చుకోవాలనీ తెలుపడం జరిగింది. స్టేషన్ కి తరలించి వాహన యజమానులకు డాక్యుమెంట్స్, నెంబర్ ప్లేట్స్ సరిగా అమర్చుకోమని తెలుపడం జరిగింది. ఏ వాహనాల కైనా తప్పనిసరిగా నంబర్ ప్లేట్ కనబడే విధంగా అమర్చుకోవాలని, లేని యెడల పోలీసు శాఖ తరపున నిర్వహించే తనిఖీ సమయములో పట్టుబడితే అట్టి వాహనానికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు.వాహన తనిఖీ సమయంలో తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.

## పాముకాటుకు గురైన పాలు తాగే పసికందు

- ఆర్థిక సహాయం కొరకు ఎదురుచూపులు



**మందమర్రి టౌన్, జులై 5, సూర్య మేజర్ న్యూస్.**
కన్నతల్లి ఒడిలో పాలు తాగే పసికందు పాముకాటుకు గురైన పసిగుడ్డు ప్రాణపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంటే ఆ తల్లి రోదన అందరి కంట్లో కంట తడి పెట్టిస్తోంది. పాముకాటుకు గురైన పసికూన ప్రాణాపాయ స్థితిలో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతున్న హృదయ విదారకరమైన సంఘటన గురువారం మందమర్రి పట్టణంలో చోటుచేసుకుంది. సిఈఆర్ క్లబ్ పరిధిలోని గాంధీ నగర్ చెందిన మల్యాల శ్రీనివాస్ ఇంటికి చున్నాలు వేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయన కుమార్తె కీర్తికి గత సంవత్సరం వివాహం చేయగా, ఆమెకు తొలి కాన్పు కోరకు పుట్టింటికి వచ్చి పండంటి మగ శిశువుకు జన్మనిచ్చింది. గురువారం రాత్రి ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో బాబును పాము కాటు వేయడంతో బాబును హుటాహుటిన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, బాబు పరిస్థితి విషమించిందని వైద్యులు బాబుని మెరుగైన వైద్య చికిత్స కోసం వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాబు పరిస్థితి విషమంగా ఉందని కుటుంబీకులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మంచి మనసున్న ప్రతి ఒక్కరూ పసికందు వైద్య చికిత్స సహాయం కొరకు ఫోన్ పే, గూగుల్ పే నంబర్ 7993411825, కానీ అకౌంట్ నెంబరు 62318845201, ఐ ఎఫ్ ఎస్ సి: నం.0020128 కు ఆర్థిక సహాయం చేసి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని బాబు తల్లి కీర్తి వేడుకుంటుంది.



సింగరేణికి బొగ్గు గనులు రాని పక్షంలో

## పది సంవత్సరాల్లో సింగరేణి కనుమరుగు

- కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

వినతి పత్రం అందజేత

**మందమర్రి టౌన్, జులై 5, సూర్య మేజర్ న్యూస్.**
గోదావరి పరివాహక, తెలంగాణలోని బొగ్గు గనులను తెలంగాణ ఆణిముత్యం సింగరేణికి సంస్థకు కేటాయించకుండా, సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్రలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ, సింగరేణిని కాపాడాలని అన్ని కార్మిక సంఘాలు సిపిఐ, సిపిఎం, ఏఐటియుసి, సిఐటియు లతోపాటు పలు కార్మిక సంఘాలు ఏకమై



బొగ్గు గనుల వేలం పాట లేకుండా సింగరేణికి కొత్తగనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ, సిపిఎం పార్టీలతో పాటు వారి అనుబంధ కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, సిఐటియు ల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి, ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హాజరైన వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ సింగరేణికి బొగ్గు గనులు రాని పక్షంలో పది సంవత్సరాల్లో సింగరేణి కనుమరుగు అవుతుందని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రైవేటీకరణ వల్ల జరిగే నష్టాన్ని గుర్తించి వ్యతిరేక పోరాటాలను నిర్వహిస్తేనే భవిష్యత్తులో ఇబ్బందులు లోను కారని అన్నారు. దేశ జాతీయ సంపద అయిన బొగ్గును ప్రభుత్వ రంగంలో ఉండాలని జాతీయకరణ చేస్తే, నేడు బొగ్గు డిమాండ్ ఉన్నదని, ఎలాంటి అనుభవం లేని పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు కట్టబెట్టేలా కమర్షియల్ మైనింగ్ చట్టాన్ని తీసుకువచ్చి, ప్రభుత్వ రంగ సంస్థలైన కోల్ ఇండియా, సింగరేణి నిర్వీర్యం చేసేలా చూస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలు సరైనవి కాదన్నారు. వెంటనే సింగరేణికి కొత్త గనులు కేటాయించి, కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికే సింగరేణి తరపున వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి, బొగ్గు నిల్వలు కనుగొన్నదని, వాటికి అనుమతులు వస్తాయని ఆశతో చుట్టుపక్కల, పరిసర ప్రాంతాలకు సైతం ఖర్చు చేసినందున ఆ గనులను సింగరేణికే కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం అన్ని పార్టీలతో అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి, ప్రధానమంత్రి దగ్గరికి తీసుకువెళ్లి, సింగరేణిని కాపాడే ప్రయత్నం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఏఐటీయూసీ, సిఐటియు ల జిల్లా నాయకులు, రామకృష్ణాపూర్, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలోని బ్రాంచ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

